దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

శుక్రవారం । 10 । జూలై । 2026

## ఎంపీ రవిచంద్రకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత బాధ్యతలు.. కొత్తగూడెంలో సంబరాలు




**తొలి సమయం, కొత్తగూడెం;జూలై, 09:**
రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించిన పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కొత్తగూడెంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, సర్పంచులు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. బాధావత్ శాంతి మాట్లాడుతూ పార్టీ విధేయత, కష్టపడి పనిచేసే నాయకత్వానికి గుర్తింపుగా రవిచంద్రకు ఈ బాధ్యతలు అప్పగించారని అన్నారు. పార్లమెంట్‌లో పార్టీ తరఫున సమర్థంగా గళం వినిపిస్తున్న రవిచంద్రకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సంకు బాపన అనుదీప్‌తో పాటు పార్టీ జిల్లా, మండల నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిడిగూడెంలో తుడుం దెబ్బ సీనియర్ నాయకుడు పూనం రామనాథంకు నివాళి



**తొలి సమయం ఇల్లందు;జులై, 09:**
ఇల్లందు మండలం మామిడిగూడెం గ్రామంలో తుడుం దెబ్బ సీనియర్ నాయకుడు, పలు ఆదివాసీ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన పూనం రామనాథం దశదిన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ ఉద్యమ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఉద్యమ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల సాధన కోసం పూనం రామనాథం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి గొగ్గల కోటయ్య, తాటి వెంకన్న, మహబూబాబాద్ జిల్లా నాయకులు, ఇల్లందు మండల నాయకులు సువర్ణపాక రాంబాబు, ఈసం ముత్యాలు, సువర్ణపాక నాగేష్, ఎల్లబోయిన కృష్ణ, వజ సురేష్, తాటి రమేష్, వాసం శీను, పూసం శివ తదితరులు పాల్గొన్నారు.

## విఎంసి మ్యూజికల్ స్టూడియోను ప్రారంభిస్తున్న కళాకారుడు జగ్గిరెడ్డి

**తొలి సమయం పెబ్బేరు జులై 9**



వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విఎంసి (విఎంసి ) మ్యూజికల్ స్టూడియోను ప్రముఖ తెలంగాణ కళాకారుడు జగ్గిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో ప్రొప్రైటర్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ, వసుంధర మ్యూజికల్ ద్వారా సంగీతాభిమానులకు సుపరిచితుడిగా ఉన్న తాను, మన ప్రాంతంలో నాణ్యమైన రికార్డింగ్ స్టూడియో అవసరాన్ని గుర్తించి విఎంసి మ్యూజికల్ స్టూడియోను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు వనపర్తి జిల్లా, పరిసర ప్రాంతాలకు చెందిన గాయకులు, సంగీతాభిమానులు పాటల రికార్డింగ్ కోసం హైదరాబాద్, కరీంనగర్, నల్గొండ, సిరిసిల్ల, సిద్దిపేట వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని చెప్పారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక సౌకర్యాలతో పెబ్బేరు పట్టణంలోనే స్టూడియోను ఏర్పాటు చేశామని, సంగీతంపై ఆసక్తి ఉన్న యువతకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన రికార్డింగ్ సౌకర్యాన్ని అందించడమే తమ లక్ష్యమని ఎల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన కొత్త గాయకులను ప్రోత్సహిస్తూ వారి పాటలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ స్టూడియో వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణానికి చెందిన ప్రముఖులు, కళాకారులు, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్టూడియో యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

### వంద శాతం విజయవంతం చేయాలి: వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

**తొలి సమయంమరిపెడ జూలై 09**




మహబూబాబాద్ జిల్లామరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి నేతృత్వంలో రాబోయే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పై ముందస్తు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. మండలంలోని 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కడుపులో నులిపురుగుల చేరడం వల్ల పిల్లలు రక్తహీనత, పోషకాహార లోపానికి గురవుతారని, దీనివల్ల వారి శారీరక, మానసిక ఎదుగుదల దెబ్బతింటుందని హెచ్చరించారు. వయస్సు వారీగా మాత్రల మోతాదు వివరాలు: 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు: సగం ఆల్బెండజోల్ మాత్రను పొడి చేసి నీటితో ఇవ్వాలి. 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు: పూర్తి ఆల్బెండజోల్ 400 ఎం.జి.మాత్రను ఇచ్చి, నమిలి మింగేలా చూడాలి. ముఖ్యమైన తేదీలు జూలై 13, 2026 (నేషనల్ డివర్మింగ్ డే): మొదటి విడతగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో మాత్రల పంపిణీ జరుగుతుంది. జూలై 20, 2026 మొదటి విడతలో వివిధ కారణాల వల్ల మాత్రలు వేసుకోలేకపోయిన మిగిలిన పిల్లలందరికీ ఈరోజు తప్పనిసరిగా మాత్రలు అందిస్తారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్ సాగర్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది ఝాన్సీ, అనిత, ఉపేంద్ర, సతీష్, అఖిల, మండల పరిధిలోని ఆశా ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జూలై 13 నుంచి 20 తేదీల్లో క్షేత్రస్థాయిలో ప్రతీ ఇంటిని సందర్శించి వంద శాతం మంది పిల్లలకు మాత్రలు అందేలా చూడాలని ఆశా కార్యకర్తలను వైద్యాధికారి ఆదేశించారు.

## బీజేపీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ రాష్ట్ర కమిటీలో అలవాల శ్రీధర్‌కు కీలక బాధ్యతలు

### - మహబూబాబాద్ జిల్లా కో- కన్వీనర్‌గా నియామకం

**తొలి సమయం మరిపెడ జూలై 9**
భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున మహబూబాబాద్ జిల్లాకు జిల్లా కో–కన్వీనర్‌గా అలవాల శ్రీధర్‌ను నియమించారు. రాష్ట్ర కమిటీ ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం అలవాల శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఎండోమెంట్ సెల్ నియమ నిబంధనలకు అనుగుణంగా నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఆకాంక్షించింది. పార్టీలోని సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులైన కార్యకర్తలను గౌరవిస్తూ, ఇతర కమిటీలు, మోర్చాలు, సెల్‌లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ చేపట్టే అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించింది. అలాగే మహబూబాబాద్ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్య



మాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని, అన్ని వర్గాల ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను చేరవేసి పార్టీ విస్తరణకు కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం ఆకాంక్షించింది. ఈ బాధ్యతలను తనపై ఉంచిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి అలవాల శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, ఎండోమెంట్ (ధార్మిక) సెల్‌ను జిల్లాలో మరింత బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

### ఉపాధి హామీ పథకం నిధులతో అభివృద్ధి పనులు భూమిపూజ చేసి ప్రారంభించిన సర్పంచ్ కాలు నాయక్

**తొలి సమయం మరిపెడ జూలై 9**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బాల్యా తండా గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. గ్రామ ప్రజల ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కాలు నాయక్ భూమిపూజ చేసి అధికారికంగా శ్రీకారం చుట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాలు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ గ్రామపంచాయతీ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని



చెప్పారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థులు సీసీ రోడ్డు నిర్మాణాన్ని స్వాగతిస్తూ, ఈ పనులు పూర్తయితే రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గుతాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పనులు విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.

## టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

### జి.ఓ.25 రేషనలైజేషన్ నిబంధనలు మార్చాలని డిమాండ్ అశాస్త్రీయ సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలి

### జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్

**తొలి సమయం (దంతాలపల్లి జులై 09)**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారము సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల సమస్యల సేకరణ, ప్రభుత్వ పాఠశాలల సమస్యల సేకరణతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షులు తాలూరి రవీందర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ...తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించాల్సిన సమయంలో అశాస్త్రీయమైన జి.ఓ.25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయమని విమర్శించారు.

**టిపిటిఎఫ్ డిమాండ్లు:** ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండాలి. 40 మంది వరకు 2గురు, 60 మంది వరకు 3గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలి. ప్రతి



ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిని నియమించాలి. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలి. నేటి సామాజిక పరిస్థితులను దృష్టి లో ఉంచుకొని ఉన్నత పాఠశాలలో ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక సెక్షన్‌గా పరిగణించి జి.ఓ.25 ను సవరించాలి. అనంతరం కార్యక్రమంలో పాల్గొనిన జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..ఉద్యోగ ఉపాధ్యాయులకు బుద్ధిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఈహెచ్ఎస్ విధివిధానాలను వెంటనే వెలువరించాలని, ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాలూరి రవీందర్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు సురేంద్ర గుప్తా, మాదాసు రాములు, పరంకుశ చారి, కొంపెల్లి రామయ్య, రుద్రమరాజు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి బంద్ విజయవంతం చేయాలి: పీడీఎస్‌యూ




**తొలి సమయం, ఇల్లందు;జులై, 09:**
విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా గురువారం నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి జె. గణేష్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గేటు ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రతిపాదనను విరమించుకోవాలని, విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈవో, డీఈవో, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత రవాణా, మధ్యాహ్న భోజన పథకం, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శ్రావణ్, నవదీప్, చరణ్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలి సమయం, ఇల్లందు;జూలై, 09:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు సింగరేణి క్లబ్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గ్రామాల సమస్యలను గుర్తించి సమగ్ర అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, జిల్లా అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆఫీస్ అతి సమీప కంబాల చెరువు కబ్జా బాగోతం

- సీరియస్‌గా డబ్బాను కూల్చిన గత డిప్యూటీ కలెక్టర్
- ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి తిరిగి గుంచి నిర్మాణం చేసి, దాని చుట్టూ ఉన్న చెరువును జాగను దర్జాగా మట్టితో పూడుస్తున్నారని వినపడుతున్న విమర్శలు
- డాక్యుమెంట్లు ఫేక్ వా లేక వర్జినలా తేల్చనున్న అధికారుల ఉదాసీనతపై పలు అనుమానాలు

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ జూలై 9:**
మానుకోట గత ప్రభుత్వ హయాంలో భూములు మరియు చెరువులు, నోటిఫైడ్ కుంటలు కబ్జకోరుల తుఫాన్ లో కొట్టుకపోయి చిన్న చిన్న డబ్బాలుగా మారాయి, ప్రభుత్వ భూములు, చెరువులు వాటి స్వరూపాలను కోల్పోయాయి, వేల ఎకరాల సంఖ్యలో ఉన్న ప్రభుత్వ భూముల లెక్కలు ఇప్పుడు వందలకు మాత్రమే మిగిలాయని, పట్టణ ప్రజల్లో బలమైన విమర్శలు ఉన్నాయి, ప్రభుత్వ భూముల విధ్వంసానికి విసిగిన జిల్లా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చరిత్రలో ఎన్నడు లేని విధంగా, న భూతో న భవిష్యత్తు అన్నట్లు అశేషమైన ఓట్లతో కాంగ్రెస్ కు పట్టం కట్టారు, వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతం లో కబ్జాకు గురికాగ, మిగిలిన చెరువులను ప్రభుత్వ భూములను కూడా కాపాడలేక పోతోంది అనే అభిప్రాయాలు పట్టణ ప్రజల్లో కొనసాగుతున్నాయి అనడానికి నిదర్శనంగా మానుకోట కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా హైవేకు ఆనుకొని ఉన్న కంబాల చెరువు అంచు కబ్జా బాగోతం నిదర్శనంగా నిలుస్తుంది



వివరాల్లోకి వెళితే.కలెక్టర్ ఆఫీస్ కు అతి సమీపంలో రోడ్డుకు ఇరువైపులాభూముల విలువ ఖరీదైపోయింది. దాంతో హైవేకు ఆనుకొని ఉన్న కంబాల చెరువు అంచుపై కొందరి కన్ను పడింది, చెరువులో అట్టివారు మొదట ఓ గుంచిని నిర్మాణం చేసి దాని వెనుక ఉన్న చెరువును మట్టితో పూడ్చి వేసే పనికి పూనుకున్నారు అని ఆరోపణలు వినపడుతున్నాయి. ఈ వార్త తెలిసిన అధికారులు మరియు గత డిప్యూటీ కలెక్టర్ సీరియస్ గా గుంచి నిర్మాణాన్ని కూల్చి వేశారు. కూల్చివేసినాక ,కొంత కాలము గ్యాప్ తీసుకున్న అక్రమార్కులు చెరువు అంచుభూమి మరియు గుంచి కి డాక్యుమెంట్లు సృష్టించారని ఆరోపణలు వినపడుతున్నాయి.. తిరిగి గుంచి నిర్మాణం చేసారు.. గుంచి వెనకాల గల చెరువును పెద్దపెద్ద టిప్పర్లతో అక్రమ మట్టి ద్వారా చెరువును అక్రమంగా కూల్చివేసే కార్యక్రమానికి తెర తీశారు . అయితే గమనించిన అధికారులు అట్టి చెరువు ఆక్రమణను నిలుపుదల చేశారు, చెరువు అక్రమ పూడ్చివేతకు బాధితులైన అక్రమార్కులు డాక్యుమెంట్లను సృష్టించి ఇది సక్రమమైన రిజిస్ట్రేషన్ భూమి అని వాదన చేస్తున్నారు అని తెలుస్తోంది. కనుక డాక్యుమెంట్లు సరియైనవా! కాదా అని



త్వరిత గతిన నిగ్గు తేల్చాల్సిన అధికారుల ఉదాసీనతపై పలు అనుమానాలకు తావిస్తోంది.

**వార్డ్ కౌన్సిలర్ సంబంధిత,మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ వివరణ..**

కంబాల చెరువు సుందరీకరణకు ప్రభుత్వం డబ్బులు మంజూరు చేసింది.. 84 ఎకరాల పైచిలుకు గుంటలు చెరువు విస్తీర్ణం ఉన్నది, అక్రమ గుంచి మరియు పూడ్చిన స్థలం చెరువుదా! కాదా కాదా అనే విచారణలో ఉన్నది త్వర లో అధికారులు నిగ్గు తెలుస్తారు..వెంటనే అధికారులు స్పం దించి కంబాల చెరువు కబ్జా బాగోతం పై చర్యలు తీసుకొని కంబాల చెరువుతోపాటు జిల్లా కేంద్రంలోని అన్ని చెరువుల కు రక్షణగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు...

తొలి సమయం
శుక్రవారం । 10 । జూలై । 2026

## బీజేపీ వనపర్తి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా ద్యారపోగు సుబ్రమణ్యం నియామకం



**తొలి సమయం, వనపర్తి, జులై 09**

భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన శ్రీ ధ్యారపోగు సుబ్రమణ్యం గారిని నియమించారు. ఈ సందర్భంగా బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీ దుప్పల్లి నారాయణ గారు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేయాలని జిల్లా అధ్యక్షులు సూచించారు. శ్రీ ద్యారపోగు సుబ్రహ్మణ్యం గారు పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శ్రీశైలం, కేతూరి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శులు పి. శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, దళిత మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు ఆగపోగు చాణిక్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రీ ధ్యారపోగు సుబ్రహ్మణ్యం కి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రైతు సంఘం పాన్గల్ మండలం నూతన కమిటీ ఎన్నిక

**తొలి సమయం, వనపర్తి, జులై 09**



తెలంగాణ రైతు సంఘం పాన్గల్ మండల మహాసభలు తెల్ల రాళ్లపల్లి గ్రామంలో నిర్వహించుకోవడం జరిగింది ఈ మహాసభలకు రాష్ట్ర నాయకులు జబ్బర్ గారు, తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్ పాల్గొని నూతన కమిటీని ప్రకటించడం జరిగింది, నూతన మండల అధ్యక్షులుగా తెల్లరాలపల్లి గ్రామ సర్పంచ్ జమ్ములయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, మండల సహాయ కార్యదర్శులుగా కొంకల వెంకటయ్య,బాబు నాయక్, కిల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా పి నరేందర్, వెంకటయ్య నాయుడు, ఏటూరి రాజు, కమిటీ సభ్యులుగా, భీమయ్య, బాలస్వామి, బాలు నాయక్, ఓ బాలస్వామి, నాగరాజు లను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది, ఈ మహాసభలకు 15 గ్రామ పంచాయతీల నుండి 95 మంది రైతు సంఘం ప్రతినిధులు పాల్గొని మహాసభలను విజయవంతం చేశారు, రానున్న కాలంలో రైతు వ్యతిరేక విధానాల మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల మీద రైతులను ఐక్యం చేసి ఉద్యమిస్తామని నూతన నాయకత్వం మాట్లాడారు, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాము, కెవిపిఎస్ మండల నాయకులు భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో సుభిక్షం...రేవంత్ పాలనలో విధ్వంసం

**తొలి సమయం, వనపర్తి, జులై 09**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు అప్పుల తిప్పలు తప్పా ఆనందం కరువు. మంత్రుల పర్యటన ఆత్మస్తుతి.. పరనిందలా సాగింది. ఆత్మహత్య చేసుకున్న ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు సిద్ధి.రాము కుటుంబానికి 25లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. నియోజకవర్గంలో ప్రచారం ఫుల్...అభివృద్ధి నిల్.గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు. నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్. నిన్న వనపర్తి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన ఆత్మస్తుతి పరనిందను తలపించింది అని గత ప్రభుత్వంలో మంజూరు అయిన అభివృద్ధి పనులకే మళ్ళీ శంకుస్థాపనల చేయడం వారి అసమర్ధతకు నిదర్శనం అని మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి గారి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశంలో గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్ ఘాటుగా విమర్శించారు. ఒకవైపు నిన్న ఊకదంపుడు ఉపన్యాసా లతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని మంత్రి పొంగులేటి మాట్లాడుతుం డగానే ఖిల్లా ఘనపూర్ మండలం వెంకటాంపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు సిద్ధి.రాము సకాలములో ఇందిరమ్మ ఇంటి బిల్లులు రాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకోవడం కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట అని విమర్శించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లపై లేనిపోని ఆశలు కల్పించి ఉన్న ఇండ్లను కూలగొట్టించి సకాలములో బిల్లులు ఇవ్వకుండా ఇచ్చే 5లక్షల రూపాయలు సరిపోక అప్పులు చేసి పూర్తి చేసుకొని వాటిని చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారు చివరకు ఆత్మహత్యలు శరణ్యం అని భావిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే5లక్షల నిధులలో కేంద్ర ప్రభుత్వం లక్ష యాభై వేలు,గ్రామ పంచాయతీ నిధులు లక్ష ఇరవై వేల రూపాయలు ఉన్నాయని మీరిచ్చే 2లక్షల ముప్పై వేల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఏ మూలకు సరిపోతాయని విమర్శించారు. ఆత్మహత్య చేసుకున్న ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు సిద్ధి.రాము వ్యవసాయంలో



నష్టాలు ఇంటి నిర్మాణం అప్పులు చెల్లించలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఇది ప్రభుత్వం చేసిన హత్యగా భావించాలని అందుకే ప్రభుత్వం బాధ్యత వహిస్తూ ఆ కుటుంభానికి పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని అదేవిధంగా 25లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేయాలని గట్టు యాదవ్,నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చే నిధులు 5లక్షల నుండి 10లక్షలకు పెంచాలని లేకపోతే ఇంకా ఆత్మహత్యలు జరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. సిద్ధి.రాము మృతి పట్ల మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రగాఢ సం తాపం తెలియజేసారని త్వరలో కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు అని తెలిపారు. మంది పైసలకు మంగళ హారతులు పడుతున్న మంత్రులు, ఎం.ఎల్.ఏ.గతములో గౌరవ నిరంజన్ రెడ్డి గారు సాధించిన ఐ.టి టవర్,పాలిటెక్నిక్ ఆధు నీకరణ కోసం వరుసగా 22కోట్లు,13కోట్ల నలభై లక్షలు మంజూరు చేయించి కె.టి.ఆర్ గారితో శంకుస్థాపన చేయించారం మళ్ళీ అవే పనులకు ఆర్భాటంగా మంత్రులను రప్పించి శంకుస్థానాలు చేయించడం అంటే మంది పైసలకు మంగళ హారతులు పట్టింటువుందని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నందిమల్ల. అశోక్ దుయ్యబట్టారు. తెచ్చిన నిధులకు శంకు స్థాపనలు చేయడం కాదు చేతనైతే 10శాతం మిగిలిన రోడ్ల విస్తరణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కె.సి.ఆర్ పాలనలో జరిగిన సంక్షేమం ప్రజలకు గుర్తు రాకుండా రోజుకో కొత్త నాటకం ఆడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కాగ్ నివేదిక ప్రకారం కె.సి.ఆర్ ప్రభుత్వం కేవలం 3లక్షల 80వేల కోట్లు అని స్పష్టం అవుతుంటే ప్రజలను మభ్యపెట్టడానికి 8లక్షల కోట్లు అని సి.ఎం. 7లక్షల కోట్లు అని మంత్రులు మాట్లాడుతున్నారని పత్రికలో ప్రకటనలు ఇవ్వడం కాదు దమ్ము,దైర్యం ఉంటే మా నాయకులు కె.టి.ఆర్,హరీష్ రావు గారితో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కె.సి.ఆర్ అప్పుచేసి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారనికె.సి.ఆర్ అప్పుచేసి సచివాలయం కట్టారని కలెక్టరేట్లు కట్టారని కె.సి.ఆర్ అప్పుచేసి మెడికల్ కాలేజీలు కట్టారని కె.సి.ఆర్ అప్పుచేసి 11వందల గురుకుల పాఠశాలలు కట్టారని. కె.సి.ఆర్ అప్పుచేసి ఊరు ఊర్లలో వైకుంఠ ధామాలు కట్టారని కె.సి.ఆర్ అప్పుచేసి 72వేల కోట్ల రైతు బంధు ఇచ్చారని కె.సి.ఆర్ అప్పుచేసిఆసరా పింఛన్లు, కె.సి. ఆర్ కిట్లు,కంటి వెలుగు,విద్యార్థులకు విద్యా బరోసా,దళిత బంధు, బి.సి.బంధు,వంటి పథకాలు ఇచ్చారని మరి రెండున్నర ఏళ్లలో 3లక్షల కోట్లు అప్పుచేసి రేవంత్ రెడ్డి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని గట్టు యాదవ్,అశోక్ డిమాండ్ చేశారు. మూడేండ్లు కావస్తున్న కేవలం పేపర్ ప్రకటనల ద్వారా వేల కోట్ల నిధులు కనిపిస్తున్నాయి తప్పా ప్రజా క్షేత్రంలో ఒక్క తట్టమట్టి తీసిన పాపాన పోలేదని ఇప్పటికైనా ప్రకటనలు,దూషణలు మాని అభివృద్ధిలో పోటీ పడాలని హితవు పలుకుతూ లేకపోతే ప్రజలే మిమ్మల్ని బొంద పెడతారని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ హెచ్చరించారు. ఈ సమావేశములో గంధం. పరంజ్యోతి,హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్,సునీల్ వాల్మీకి, సయ్యద్.జమీల్, నీలస్వామి, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**- తొర్రూరులో జెండా ఆవిష్కరణ**

**జ్ఞానం, శీలం, ఏకత**

**- పరిషత్ ప్రత్యేకత**

**తొలి సమయం (తొర్రూరు,జూలై 09)**

జ్ఞానం, శీలం, ఏకత పరిషత్ ప్రత్యేకత అంటూ, క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణం అనే నినాదంతో కోట్లాది మంది విద్యార్థులకు మార్గం చూపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ – ఏబీవీపి యొక్క 78వ వ్యవస్థాపక దినోత్సవం ను తొర్రూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక దత్తు ఒకేషనల్ జూనియర్ కాలేజి వద్ద ఏబీవీపి తొర్రూరు మండల కన్వీనర్ చిలుక మనోజ్ ఏబీవీపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో కేవలం ఐదుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపి నేడు ప్రపంచంలోనే అతి పెద్ద, అత్యంత శక్తివంతమైన విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందని తెలిపారు. దేశంలో ఏ విద్యార్థికి కష్టమొచ్చినా, సమస్య ఉన్నా నేనున్నాను అంటూ ముందుండి పోరాడే ఏకైక సంస్థ ఏబీవీపి అని, కేవలం విద్యార్థుల సమస్యలే కాకుండా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, సవాళ్లను ఛేదించి జాతి నిర్మాణం కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్న సంస్థ అని కొని యాడారు. విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూనే, విద్యార్థులలో దేశభక్తిని ప్రబోధం చేస్తూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిస్తూ దేశం కోసం, ధర్మం కోసం నిరంతరం పనిచేస్తున్నది ఏబీవీపి అని వివరించారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పై పోరుబాటతో పాటు తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి అసెంబ్లీని ముట్టడించి విద్యార్థుల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఏబీవీపికే దక్కిందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీసే విధంగా అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్న సామాజిక సంస్థ ఏబీవీపి అని తెలిపారు. ఏబీవీపి ఆవిర్భావ దినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా దేశం మొత్తం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని, విద్యార్థులు ఏబీవీపి చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి సీనియర్ నాయకులు పల్లె కుమార్, పైండ్ల రాజేష్, నూకల నవీన్, సాగర్, భంటి, కార్తీక్, ఉమేష్, అరుణ్, శిరీష, అక్షయ, సౌజన్య, కరుణ, మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలకు గుర్తింపు బిరుదరాజు వెంకటేశ్వర్ రాజుకు గౌరవ డాక్టరేట్



**తొలిసమయం, హైదరాబాద్/పుదుచ్చేరి, జూలై 9 :**



మీడియా రంగంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయడంతో పాటు రెండు దశాబ్దాలుగా సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, జాతీయ చైర్మన్ బిరుదరాజు వెంకటేశ్వర్ రాజుకు యునైటెడ్ అమెరికా యూనివర్సిటీ () గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేసింది. పుదుచ్చేరిలో నిర్వహించిన లీడర్షిప్ అండ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకుడు డాక్టర్ కె. వెంకటేశన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ సర్టిఫికేట్, పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిరుదరాజు వెంకటేశ్వర్ రాజు మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందజేసిన యూనివర్సిటీ యాజమాన్యానికి, ప్రమోషన్ టీంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, బాధిత మహిళలకు అండగా నిలుస్తూ సామాజిక సేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని పేర్కొన్నారు. అలాగే తనకు నిరంతరం సహకరిస్తున్న దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాత విధానంలోనే సర్వేస్ టు సర్వేస్ బదిలీలు జరపాలి

**సీనియర్ సర్వేస్ జనరల్ అసిస్టెంట్స్ ఆవేదన**

**జిఎం కవిత నాయుడుకు వినతిపత్రం అందచేత**

**తొలిసమయం, కొత్తగూడెం, జూలై 9 :**

సింగరేణి సంస్థలో సర్ఫేస్ ఉద్యోగుల బదిలీలను గతంలో అమలులో ఉన్న విధానంలోనే కొనసాగించాలని సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ కార్మికులు కోరుతున్నారు. ప్రస్తుతం సర్ఫేస్ టు సర్ఫేస్ వెబ్ కౌన్సిలింగ్ నిలిపివేయడం ద్వారా గత 10 నుండి 25 సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తున్న తమకు అన్యాయం జరిగిందని తాము భావిస్తున్నామని, దీని ద్వారా తమ కుటుంబాలు తీవ్ర మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉద్యోగుల సీనియారిటీ, ఖాళీలు, కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సర్ఫేస్ టు సర్ఫేస్ బదిలీలు చేపట్టేవారని గుర్తు చేస్తు తమకు న్యాయం జరిగేలా చూడాలని పర్సనల్ జిఎం కవిత నాయుడు, జిఎం శాలేం రాజు లకు వినతిపత్రం అందచేశారు. గతంలో ఇక్కడ పని చేసిన తాము యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం నుండి సత్తుపల్లి వరకు ప్రతి రోజు అప్ అండ్ డౌన్ చేస్తూ విధులు నిర్వహిస్తున్నామని విన్నవించారు. మహిళా ఉద్యోగులు, వృద్ధ తల్లిదండ్రులు ఉన్న కుటుంబాలు, చిన్న పిల్లల చదువులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలను పరిగణన



లోకి తీసుకుని వెబ్ కౌన్సిలింగ్ లు బదిలీలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తు, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో అమలైన పారదర్శక విధానాన్నే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా పాత విధానంలోనే సర్ఫేస్ టు సర్ఫేస్ బదిలీలను అమలు చేసి తమకు న్యాయం చేయాలనీ కోరగా వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కవిత నాయుడు, జిఎం శాలేం రాజు సంబంధిత అధికారులకు సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్స్ వినతిపత్రాన్ని సిఫారసు చేసినట్టు తెలిపారు. అధికారలను కలిసిన వారిలో యాకుబ్, రవి కుమార్, సురేష్, ఆవుల రమేష్, కీర్తి రమేష్, రాములు, అప్పారావు, కుమార్, యాకుబ్ పాషా, మంగ్య, రమేష్, సత్తి, అన్వర్, శ్రీ హరి, రాములు, గోపి, రాఫ్, అశోక్,